# కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్
# అశోక్ సస్పెండ్

- బాచ్‌పల్లిలో సర్వే నెంబర్ 83ను రిజిస్ట్రేషన్ చేసినందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ ఆదేశాలు
- సర్వే నెంబర్ 83లో రాజకీయ చేసిన బాచ్ పల్లి రెవెన్యూ అధికారులు- సీలింగ్ భూముల రికార్డులు తారుమారు
- బాచ్ పల్లి భూములపై బడా కంపెనీలు దృష్టి

3








**కుత్బుల్లాపూర్ – 23:(నవభూమి ప్రతినిధి)** మైరాన్ మాయ బాచుపల్లి లో నయా భూదందా రంగంలోకి బడా కంపెనీలు. అధికారులతో కుమ్మకు – సీలింగ్ రికార్డుల తారుమారుఅసలైన పట్టాదారుల భూములు కజ్జా అసలైన వారసులకు రిజిస్టేషన్ చేసిన అధికారి సప్పెండ్ కు ఓత్తిడి. బాచుపల్లి భూములకు బహిరంగ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.. విస్తరిస్తున్న మహా నగరానికి సమీపంలో అన్ని సౌకర్యాలతో ఔటర్ రింగ్ రోడ్డు కు అనుసందానంగా, పేరుగాంచిన ఇంటర్నేషనల్ స్కూల్స్ ఉండటంతో రియల్ ఎస్టేట్ కంపెనీలు బాచుపల్లిలో పెట్టుబడులు పెడుతున్నాయి.ఈ క్రమంలో ఖాళీగా ఉన్న భూములకు మంచి డిమాండ్ ఉంది. దాంతో కొందరు అక్రమార్కులు బాచుపల్లి లో ఉన్న సీలింగ్ భూములపై కన్నేశారు.ఎలాగైనా ఈ భూములను కోట్టేయాలని ప్లాన్ చేస్తున్నారు.కోడూరువెంకటరామయ్య అనే వ్యక్తి బాచుపల్లిలో 1966లో కోనుగోలు చేసిన మెత్తం 116 ఎకరాల భూమి ప్రభుత్వం 1975లో సీసీ నెంబర్ 702 /%వీ%/75 ద్వారా సీలింగ్ భూమిగా డిక్లేర్ చేసింది. అప్పటి నుండి ఈ భూములు తమకు తిరిగి కేటాయించాలని కోడూరు వెంకట్రామయ్య ఆతని సోదరుల వారసులు అప్పటిక నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ కోర్టులో %ూా=ూా 1/2021, ఔూ% 7833/2025, 14125 / 2025 ద్వార న్యాయపోరాటం చేస్తున్నారు. ఈవేమి పట్టని స్థానికంగా ఉన్న కొంతమంది కుల రాజకీయ నాయకులు, కార్పొరేట్ కంపెనీలతో కలిసి ఈ భూములపై కన్నేశారు.చాల వరకు భూములను ఇప్పటికే కజ్జా చేశారు. సీలీంగ్ రికార్డులను తారుమారు చేసి తమ పేర్ల పై రికార్డులో ఎంట్రీ ఇస్తున్నారు..ఈ వ్యహారంలో కీలక పాత్ర , సూత్ర దారులు గా రెవన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు.బాచుపల్లి సర్వేనెంబర్ 83 లో మెత్తం 17 ఎకరాల 30 గుంతల భూమి ఉంది. ఈ భూమిలో 1966లో డాక్యుమెంట్ నెంబర్ 157/ 1966 ద్వారా నిమ్మగడ్డ శ్రీరామనాథం 5 ఎకరాల 10 గుంటల భూమిని కొనుగోలు చేశారు.. 164 1966 డాక్యుమెంట్ ద్వారా 6 ఎకరాల 35 గుంటల భూమిని వేములపల్లి కృష్ణమూర్తి, 165/1966 డాక్యుమెంట్ ద్వారా 5 ఎకరాలు 25 గుంటల భూమిని కోడూరు వెంకటరామయ్య పట్టాదారు అయిన నవాబ్ జుల్ఫికర్ అలీ సాబ్ నుండి కొనుగోలు చేశారు. 1966లో రిజిస్ట్రేషన్ ద్వారా అమ్మిన భూములు తిరిగి తమకు 1976లో అమ్మారని చూపుతూ నకిలీ సాదా బైనమా దస్తావేజులు తయారు చేసుకొని 83 సర్వే నెంబర్ లో ఉన్న 83/%ూా% సబ్ డివిజన్ సీలింగ్ భూమిని ఖయ్యూం అనే వ్యక్తి పేరు మీదకి %ూా/3062/89 13 (దీ%) ద్వార బదయించారు. కోడూరు వెంకట్రామయ్య వీల్ డీడ్ 37/1978 ప్రకారం రికార్డులో ఉన్న కేల్ కిషోర్ కుమార్ ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు.భవిష్యత్తులో లీగల్ గా ఇబ్బందులు తల్లేతే అవకాశం ఉందని ఖయ్యూం ద్వారా ఈ భూమిని ఇతరులకు బదలాయించారు. లీగల్ గా లోసుగులు తెలుసుకున్న మైరాన్ హెూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాండ్యూయర్ డెవలపర్స్ బిల్డర్స్ తమకు అధికార పార్టీతో మంచి పలుకుబడి ఉందని తాము లీగల్ గా అన్ని సెటిల్ చేసుకుంటామని ఈ సీలీంగ్ భూమిలోకొంత భాగాన్ని డెవలప్మెంట్ కోసం, మిగిలిన దాన్ని నేరుగా కొనుగోలు చేసాయి..సీలింగ్ భూమిహద్దులతోతమకు అనుమతులు రావని గ్రహించి పక్కనే ఉన్న ఇతర పట్టాదారుల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలుప్రారంభించాయి. విషయం తెలుసుకున్న నిమ్మగడ్డ శ్రీరామనాథం వారసులు తాము గతంలో అమ్మిన 2 ఎకరాల 11 గంటల భూమి పోను 2 ఎకరాల 39 గుంటలను తమ పేరు మీది. ఈ మధ్యే ఖుత్బూలపూర్ సబ్ రిజిస్టార్ అపీసు లోగిఫ్టీడ్గా మార్చుకున్నారు. దాంతో ఎలాగైనా లీగల్ సమస్యలు తల్లేతే అవకాశం ఉందని గ్రహించిన మైరాన్ హెూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు క్యాండ్యూయర్ డెవలపర్స్ నిమ్మగడ్డ వారసులు చేసుకున్నగిఫ్ట్ డీడ్ తప్పుగా చేశారని ఎలాగైనా దాని రద్దూ చేయాలని అధికారలపై ఓత్తిడి చేస్తున్నారు.ఈ క్రమంలో గిఫ్ట్ డీడ్ చేసిన సబ్ రిజిస్టార్ పై స్టాంప్స్ అండ్ ఐజీ కి పిర్యాదు చేయించి వాళ్లు సీలీంగ్ బాగోతం బయట పడకుండా జాగ్రత్త పడుతున్నారు. రెవెన్యూ అధికారుల మాత్రం ఇంత జరుగుతున్న సీలింగ్ భూముల వ్యవహారంలో ఎక్కడ కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.. నిజమైన పటాదారుల వద్ద ఉన్న డాక్యుమెంట్స్ ఫేక్ డాక్యుమెంట్లుగాచూపుతున్నారు.. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఈ వ్యవహారంపై లోతుగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.అరవింద్ చేరుకూరి సబ్ రిజిస్టార్ కార్యలయంలో మేము ఎవరికి డబ్బుల ఇవ్వలేదు.మాకు పరిచయాలు కూడ సరిగ్గా లేవు . మా దగ్గర ఈ భూమికి సంబందించి ద్యాకుమేంట్లతో మేము సబ్ రిజిస్టార్ కార్యాలయాని వేళ్లామ్అన్ని ద్యాకుమేంట్స్ వేరిపై చేసుకోని మా అమమ్మకు వారసత్వంగా వచ్చిన భూములనునాపేరు పైబదలాయించారు. సబ్ రిజిస్టార్ ను సప్పెండ్ చేయడం అన్యాయం . కలెక్టర్ లేటర్ %+%2/13526/2024 ప్రకారం 133-19 ఎకరాలు ప్రోబిషన్ (22ఎ) లో పెట్టారు.ఈ ప్రోబిషక్ మాకు వర్తించదు.ఇది కోడూరి వెంకటరామయ్య వారసుల %ూా=ూా% 1/ 2021 కు సంబందించింది.సి.సి నెంబర్ 702/%వీ%/75 ప్రకారం 83 సర్వె నెంబర్ లో 5 ఎకరాల 25 గుంటల భూమి సీలీంగ్ లో ఉండాలి.



# నవభూమి హైదరాబాద్



24 ఆగస్టు,2025 ఆదివారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in


యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం

# అట్టర్ ఫ్లాప్

- రైతుల కష్టాలను కూడా రాజకీయం చేస్తుండటం సిగ్గుచేటు
- యావత్ రాష్ట్ర రైతాంగాన్ని నడిరోడ్డు మీదకు తెచ్చిన దుర్మార్గ ప్రభుత్వమిది
- రేవంతు పాలనలో మద్యం పుల్లు.. ఎరువులు నిల్లు
- తులం బంగారం దేవుడెరుగు.. యూరియాను బంగారంగా మార్చిన పరిస్థితి
- రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా యూరియా సమస్యపై దృష్టి సారించు
- ప్రతిపక్షాలపై నిందలు వేయడం మాని, రైతుల సమస్యకు పరిష్కారం చూపించు
- తక్షణం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి, యూరియా సరఫరా చెయ్యి
- బిఆర్ఎస్ పార్టీ పక్షాన మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23 :** ఒకవైపు యూరియా కొరతతో రాష్ట్ర రైతాంగం అల్లకల్లోలం అవుతుంటే అధికార పక్షం దాన్ని ప్రతిపక్షాల దుష్ప్రచారంగా చెప్పడం సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు దొంగే.. దొంగ దొంగ అన్నట్లుంది. కుండపోత వానలో తడుస్తూ రైతులు గంటల కొద్దీ నిలబడటం అబద్దమా? ఆధార్ కార్డులు, పాస్ బుక్కులు, చెప్పులు క్యూలైన్లలో పెట్టడం అబద్దమా? యూరియా బస్తాలు ఇవ్వాలంటూ రైతన్నలు అధికారుల కాళ్లు పట్టుకొని వేడుకున్నది అబద్దమా? దేశానికి అన్నం పెట్టే రైతన్న యూరియా అడిగితే పోలీసు లాఠీలతో కొట్టించింది అబద్దమా? కాంగ్రెస్ ఎంపీల యూరియా పోరాటం ఫలించిందని చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి సిగ్గనిపిస్తలేదా? కాంగ్రెస్ పార్టీ చేతగాని తనం వల్లనే కదా ఈరోజు రైతులకు ఇన్ని కష్టాలు వచ్చింది. ఈ ముఖ్యమంత్రికి ముందు చూపు లేకపోవడం వల్లనే కదా రైతులు కన్నీళ్లు పెట్టాల్సి వస్తున్నది.తులం బంగారం ఇస్తామంటూ ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, బంగారం మాట దేవుడెరుగు యూరియానే బంగారంగా మార్చిండు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యాన్ని ఏరులైపారిస్తున్న రేవంత్ రెడ్డి, యూరియా బస్తాలను అందుబాటులో ఉంచడంలో అట్టర్ ఫ్లాప్ అయ్యిండు. బూటకపు వాగ్దానాలు చేసినంత సులువు కాదు, పరిపాలన చేయడం అంటే. నమ్మి నయవంచన చేసినంత సులువు కాదు, కేసీఆర్ అందించిన రైతు సంక్షేమాన్ని కొనసాగించడం అంటే. నాటి రోజులు తెస్తామని పదే పదే చెప్పే రేవంత్ రెడ్డి..అన్నమాట నిలుపుకుంటున్నడు. మల్లా కాంగ్రెస్ దుర్మార్గ పాలన నాటి పాత రోజులను తీసుకొచ్చిండు.

తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఏనాడూ యూరియా కొరత రాలేదు. ఏనాడూ రోడ్డెక్కాల్సిన దుస్థితి రాలేదు. యూరియా కొరతకు కారణమైన వారే ఈరోజు యూరియా పేరు చెప్పి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. మిస్ వరల్డ్ పేరిట రెండు నెలలు



పాలనను గాలికి వదిలేసిండు తప్ప, ఎరువులు, విత్తనాల గురించి సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు చేయలేదు. బాధ్యత లేదు, ప్రణాళిక లేదు, కార్యచరణ లేదు. ప్రభుత్వంలో ఉన్నాం, బాధ్యతగా ఉండాలనే సోయి కూడా లేకుండా ప్రతి వైఫల్యాన్ని బిఆర్ఎస్, కేసీఆర్ పై వేస్తూ రంకెలేయడం తప్ప 22 పాలనలో ఒరగబెట్టిందేమిటి రేవంత్ రెడ్డి? రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే, ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి చేతగాని తనం వల్లనే రాష్ట్రానికి ఎరువుల కొరత వచ్చింది. ఈరోజు యావత్ రైతాంగాన్ని యూరియా కోసం నడి రోడ్డుపై నిలబెట్టిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది సాగు నీళ్లు ఇవ్వడంలో ఫెయిల్, పంట కొనుగోళ్లలో ఫెయిల్, 500 బోనస్ ఇవ్వడంలో ఫెయిల్, రైతు భరోసా ఇవ్వడంలో ఫెయిల్, రైతు రుణమాఫీలో ఫెయిల్, చివరకు యూరియా సరఫరా చేయడంలో ఫెయిల్.. రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న ఈ ప్రభుత్వం ఒక ఫెయిల్యూర్ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతుల చేతులతో కాళ్లు మొక్కించుకుంటున్న ఈ ప్రభుత్వానికి తప్పకుండా ఉసురు తగులుతుంది. రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా రైతాంగానికి క్షమాపణలు చెప్పు. ప్రతిపక్షాల మీద నిందలు మాని, రైతుల యూరియా కష్టాలపై ఇప్పటికైనా దృష్టి సారించు. యూరియా, ఎరువుల కొరత పై సమీక్ష నిర్వహించి, రైతాంగానికి అవసరమైన యూరియా వెంటనే సరఫరా చేయాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# కంటోన్మెంట్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తాం





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 4వ వార్డులో రాందాస్ గార్డెన్,పిట్టల బస్తీ మరియు లక్ష్మీ నగర్‌లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులు రూపాయలు 40 లక్షలతో భూగర్భ డ్రైనేజీ మరియు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ మరియు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ గత 5 నెలలో మన 4 వ వార్డు లో సుమారు 2 కోట్ల రూపాయలు అభివృధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది అని తెలిపారు ,రాబోయే రోజుల్లో మన స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ వ్యాప్తంగా అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుంది అని,కంటోన్మెంట్ ను పూర్తి స్థాయిలో అభివృధి పథంలో నడిపిస్తాం అని వారు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు సచిన్ , బిజెపి సీనియర్ నాయకులు టోపీ శంకర్, విజయానంద్,నాగ భూషణం రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజ్ మల్లేష్ కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# లైసెన్స్ లేని యానిమల్ హాస్పిటల్‌పై డ్రగ్స్ కంట్రోల్ సిబ్బంది దాడి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23 :** డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ, గుండ్లాపోచంపల్లి గ్రామంలో ఆరోగ్యకరమైన పెంపుడు జంతువుల యానిమల్ హాస్పిటల్ పేరుతో పనిచేస్తున్న లైసెన్స్ లేని ప్రాంగణంపై దాడి చేసింది.దాడి సమయంలో, షధ లైసెన్స్ లేకుండా చట్టవిరుద్ధంగా పనిచేసే ప్రాంగణంలో అమ్మకానికి ఉన్న లివెటర్నరీ డ్రగ్స్ భారీ స్టాక్స్ స్వాధీనం చేసుకున్నాయి .

# అస్మిత తైక్వాండో లీగ్ ప్రోగామ్ పాల్గొన్న కొంపల్లి కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 23:**(నవభూమి ప్రతినిధి) కొంపల్లి మున్సిపాలిటీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అస్మిత తైక్వాండో లీగ్ లో పాల్గొన కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణ రెడ్డి తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన కొంపల్లిమున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అస్మిత తైక్వాండో లీగ్ సభ్యులు నరేష్ ,రాహుల్, కొంపల్లి మున్సిపల్ నాయకులు అంజి ముదిరాజ్ ,ఖదీర్ ,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతిపత్రం

**ఖైరతాబాద్ ఆగస్టు 23 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతిపత్రం63 డిమాండ్లతో కార్యాచరణ నోటీసు సమర్పించిన తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లాతెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జేఏసీ చైర్మన్ ఎస్. విక్రమ్ కుమార్, కన్వీనర్ ఎం. బి. కృష్ణ యాదవ్‌ల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైందని జేఏసీ నాయకులు తెలిపారు. గతంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన క్యాబినెట్ సబ్-కమిటీ, మరియు నవీన్ మిట్టల్, ఐఏఎస్, గారి అధ్యక్షతన త్రి-సభ్య సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ, ఉద్యోగుల సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, మొత్తం 63 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ కార్యాలయానికి నోటీసు రూపంలో అందజేశారు. ప్రధాన డిమాండ్లు:

ఐదు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ( ఈ హెచ్.ఎస్ ) అమలు చేయాలి.నెలకు రూ. 700 కోట్ల మేర ఉన్న పెండింగ్ బిల్లులనువెంటనేక్లియర్చేయాలి.కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్



(.సి పి ఎస్ )ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్) అమలు చేయాలి.యూనిఫైడ్ సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలి.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.వో. నెం. 57 ప్రకారం డీఎస్సీ ద్వారా నియమితులైన టీచర్లకు పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలి. 51% ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని వెంటనే అమలు చేయాలి.వివిధ కారణాలతో సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.భాగ్యనగర్ టీఎన్‌జీఓలకు గచ్చిబౌలి హౌసింగ్ స్థలాలను కేటాయించాలి.జీ.వో. నెం. 317 వల్ల నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలి.వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెంటనే పూర్తి చేయాలి. కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలి.29 రోజుల సమ్మెలో పాల్గొన్న ఎస్.ఎస్.ఎ. ఉద్యోగులకు జీతాలను

# బాల్యం నుండే భావి ఛాంపియన్లను గుర్తించాలి

- పసిప్రాయం నుండే క్రీడా ఆసక్తి కలిగించాలి
- జాతీయ క్రీడా ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి
- నేటి నుంచి తొమ్మిది రోజులపాటు జాతీయ క్రీడా దినోత్సవాలు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23 :** పసిప్రాయం నుండే పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖమంత్రి వాటికి శ్రీహరి అన్నారు.

గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈరోజు నుంచి తొమ్మిది రోజులపాటు జరిగే జాతీయ క్రీడ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్ననాటి నుండే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించడం వారిని మైదానాల వైపు ప్రోత్సహించడం కుటుంబాలకు మాత్రమే కాకుండా దేశానికి సమాజానికి ఎంతో శ్రేయస్కరమని ఆయన అన్నారు మొక్కై వంగనిది మానై వంగదు అనే సామెత మాదిరిగా పసిప్రాయం నుండే క్రీడల్లో పట్ల శిక్షణ పొందిన విద్యార్థులు క్రీడల్లో విజయాలు సాధించడమే కాకుండా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దబడతారని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో దేశంలో ఏ రాష్ట్రము నిర్వహించనంత ఘనంగా జాతీయ క్రీడ ఉత్సవాలను నిర్వహించబోతున్నామని, జాతీయ క్రీడా దినోత్సవం అని ఒక్క రోజుకే పరిమితం చేయకుండా తొమ్మిది రోజుల పాటు వివిధ వర్గాలను క్రీడల్లో భాగస్వామ్యం చేసే విధంగా అన్ని వయసుల వారికి వర్గాల వారికి వినూత్న కార్యక్రమాలు రూపొందించామని ఆయన అన్నారు. కేవలం హైదరాబాద్ నగరానికే కాకుండా జిల్లా కేంద్రాల్లో వివిధ విద్యాసంస్థల్లో ఈ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ అనిత పి ఆర్ ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ మధు ఫ్యూచర్ ఒలంపియన్ నిర్వాహకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మూడోసారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా సయ్యద్ సలీం

**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 23 నవభూమి:** మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 4వ మహాసభలో అశ్వారావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం మూడోసారి సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంతోకాలంగా ప్రజలతో మమేకమై ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, భూ పోరాటాలకు పురిటి గడ్డ అయిన సిపిఐ అశ్వారావుపేట లో పార్టీని ముందుండి నడిపిస్తూ, సుమారు 1000 మంది పేద బడుగు బలహీన వర్గాల ఇల్లు లేని ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికి నివాసాలను ఏర్పాటు చేయడానికి కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న కామ్రేడ్ సయ్యద్ సలీం కు సిపిఐ రాష్ట్ర సమితిలో మూడోసారి చోటు దక్కటంతో సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సయ్యద్ సలీం మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై ప్రజల కోసం పోరాటం చేస్తూ పదవులకు అతీతంగా సిపిఐ పార్టీలో ప్రయాణం కొనసాగిస్తూ వస్తున్నామని. ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీని వీడకుండా పార్టీని ముందుకు నడిపించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నామని అన్నారు.రానున్న భవిష్యత్తులో కూడా అశ్వారావుపేట నియోజకవర్గం లో అదేవిధంగా రాష్ట్రంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెండోసారి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ కునంనేని సాంబశివరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సమితిలో ఎన్నికైన వివిధ జిల్లాల కామ్రేడ్స్ అందరికీ తెలియజేశారు.

## కోలా రవికుమార్‌కి డాక్టరేట్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23 :** అల్వాల్ పట్టణ వాస్తవ్యుడైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోలా రవికుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 84వ కాన్వకేషన్ కార్యక్రమంలో భాగంగా ఇస్రో చైర్మన్ "డాక్టర్ వి నారాయణన్" చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పొందడం జరిగింది. ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల యందు హిందీ విభాగంలో రిటైర్డ్ ప్రొఫెసర్ " డాక్టర్ ధరంపాల్ పీహల్ " పర్యవేక్షణలో "జయప్రకాశ్ కర్ధం కే సాహిత్య మే మానవీయ మూల్య " అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఓయూ నుంచి గౌరవ డాక్టరేట్ పొందానని రవి కుమార్ తెలిపారు. రవికుమార్ ప్రస్తుతం వికారాబాద్ జిల్లా, బంట్వారం మండలంలోని, జడ్పీహెచ్ఎస్ తోరుమామిడి పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన తను ఇంతటి గౌరవాన్ని పొందడానికి సహకరించిన కుటుంబ సభ్యులు,తోటి ఉపాధ్యాయులు, స్నేహితులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## సీపీఐ అగ్ర నాయకులు మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతాపం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23 :** ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కొద్దిసేపటి క్రితం మరణించారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఒక కొండ్రవుపల్లి అనే మారుమూల పల్లెలో జన్మించి సీపీఐ పార్టీలో జాతీయ స్థాయి నేత గా ఎదిగారని, వారు ఎన్నో ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేశారని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం వారిని స్మరించుకున్నారు

## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ అశోక్ సస్పెండ్

**(1 వ పేజీ తరువాయి)** 2019 అర్డీఓ అర్డర్ ప్రకారం 83 సర్వే నెంబర్‌లో సీలింగ్ భూమి లేదు అన్నట్లు చూపించారు. మేము మా భూమిపూర్తిగా అమ్మేశాం అంటున్నారు.మా నాల కన్వర్షన్ ఫేక్ అంటున్నారు.మాకు ఇప్పటి వరకు ఎలాంటి నొటీసులు రాలేదు .వస్తే లీగల్ గా ఎదుర్కొంటాంహద్దుల వ్యవహారం బయటక వస్తుందని డ్యాకుమెంట్ 165/1966 , 157/1966 నిసబ్ రిజిస్టార్ కార్యలయంలో తొలగించారు. నకలీ %ూ/3062/89 13 ప్రొసిగిండ్‌తో సీలింగ్ భూమిని పట్టాగా మార్చుకున్నారు. ఈ వ్యవహారం పూర్తిగా రెవన్యూ , స్టాంప్ అండ్ రిజిస్టేషన్ అధికారుల కన్నుసన్నలో నడుస్తుంది.ఉన్నతాధికారులు , ప్రభుత్వం ఇప్పటికైనా విచారణ జరిపించాలి



# దళిత బాలిక సహస్ర హత్య దారుణం

- సహస్ర పేరుతో చట్టం చేయాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో దళిత బాలిక సహస్రిని హత్యకు గురైన ఘటనపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సహస్రిని తల్లిదండ్రులు కృష్ణ, రేణుకలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో పట్టపగలు చిన్నారి హత్య జరగడం అత్యంత దారుణం అన్నారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరగాలన్నారు. బాలిక హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. సహస్రిని పేరుతో చట్టం చేస్తాం మని

ఇకపై ఇలాంటి ఘటనలు జరగకూడదన్నారు. దిశ చట్టం మాదిరిగా సహస్రిని పేరుతో ప్రత్యేక చట్టం అవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని చెప్పారు. కుటుంబానికి నష్టపరిహారం, పక్కా గృహం, ఒకరికి ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తాం అని వెంకటయ్య స్పష్టం చేశారు.



**తల్లిదండ్రుల విన్నపం-** మా బిడ్డలాగే ఎవరూ ఇలాంటి దారుణానికి గురి కాకూడదన్నారు. సహస్రిని పేరుతో చట్టం చేయాలని బాధిత తల్లిదండ్రులు కృష్ణ, రేణుక విన్నవించారు. నా కొడుకును ఇంట్లో వదిలి వెళ్ళడానికే భయంగా ఉందిని రేణుక ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్, జాతీయ మాలమహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ, ఉల్లుట్ల శివ, ఆనందరావు, నీరుడి కుమార్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు మోహన్, బాబురావు, కల్లూరి చంద్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 2న మాలల రణభేరి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23 :** శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పాటించకుండా ఎస్సీ వర్గీకరణతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలల గొంతు కోసిందని అగ్రకులాల కంటే మాలలు అభివృద్ధి చెందారని అంటరాని తను పోయినట్లుగా కేటాయించడం మాలలకు విద్యా ఉద్యోగాలలో దక్కకుండా చేసే పనికి వేసి కుట్రాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు మాలల హక్కులను కాపాడడం కోసం ఎప్పుడైనా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు పవర్ స్టార్ పాయింట్ల వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఉద్యోగాలు రాకుండా



పోతున్నాయని రోస్టర్ పాయింట్లను రాష్ట్ర ప్రభుత్వ సవరించాలని ఆయన కోరారు నవంబర్ 2న జరిగే బహిరంగ సభకు రణభేరి సభకు భారీ ఎత్తున రావాలని ఆయన పిలుపునిచ్చారు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బోర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాలల హక్కులను ఈ ప్రభుత్వం కాలరాస్తుందని దానికి వ్యతిరేకంగా రణభేరి నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షురాలు లలిత మాట్లాడుతూ మాలలు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని మాలలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వైర్ల శ్రీనివాస్ మహిళా విభాగమ అధ్యక్షురాలు మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి లతా యూత్ విభాగం అధ్యక్షులు సుధాకర్ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు రాకేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు స్థానిక సంస్థలో విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి




**షాద్‌నగర్-నవభూమి ప్రతినిధి:** బీసీలకు స్థానిక సంస్థలో విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జరిగే ఉద్యమ సన్మాన సమావేశ ప్రదేశాని విజయవంతం చేయండి సమాజంలో 56 పైగా ఉన్న బీసీల రాజకీయ సామాజికంగా వెనుకబడి ఉన్నారు 78ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో బీసీలకు దక్కిన వాటా చాలా తక్కువగా ఉండి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేసి పార్లమెంటుకు పంపబడింది కానీ బిజెపి నాయకులు పార్లమెంటులో బిల్లు పాస్ చేసే సమయములో 42 శాతములో 10 ముస్లింలకే చెందుతుంది మేము మత రిజర్వేషన్లకు వ్యతిరేకం అని వితండవాదాన్ని తీసుకొచ్చి 42 శాతం రిజర్వేషన్ కాకుండా చేస్తుంది కావున ఇట్టి విషయాలపై జరపడానికి వివిధ బిసి సంఘాల బీసీ మేధావులతో 24 -08-25 ఆదివారం నాడు ఉదయము 10 గంటలకు సమావేశాన్ని నిత్యంత ఉద్యోగుల సంఘం పెన్షనర్ భవనంలో నిర్వహించడం జరుగుతుంది కావున ఈ సమావేశంలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను తీసుకుంటుంది కావున బీసీ సంఘాలు సంఘ నాయకులు బీసీ వాదులు ప్రజా సమైక్యవాదులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటున్నామని నర్సింలు నర్సింలు కర్ణకోట రవీంద్రనాథ్ పేర్కొన్నారు.

## చంద్ర సాగర్ ,అమ్రాబాద్, ఎత్తిపోతల పథకం వెంటనే చేపట్టాలి

**షాద్‌నగర్-నవభూమి ప్రతినిధి:**మహబూబ్ నగర్ జిల్లాకు అప్పర్ ప్లాట్ కు జరిగిన అన్యాయం మరి ఎక్కడ జరగలేదని పాలమూరు వలస కూలీలుగా నిర్వాసితులుగా మిగిల్చడానికి ప్రభుత్వాల ఎందుకు పూనుకున్నాయని కృష్ణ నది తీరంలో ఈ పరివాహక ప్రదేశంలో మనమే తొలి హక్కు దారులమని మనకు దక్కవలసిన మన నీటిని మనకు దక్కనీయకుండా తరలిస్తున్నారని ఇంజనీర్లు కూడా వాస్తవ పరిస్థితుల పరిశీలనతో న్యాయన్యాయ విచక్షణతో కాకుండా రాజకీయ ప్రేరేపితంగా పనిచేస్తున్నారని ప్రభుత్వాలు సాగునీటి పనుల్లో భాగమవుతున్న కాంట్రాక్టు కంపెనీలు రాజకీయ పార్టీలు నాయకులు అధికారులు ఎంతెంత అక్రమ సంపాదనకు తెగబడుతున్నారోమనం చూస్తూనే ఉన్నామని ఇంత కాలంగా సాగునీటి పారుదల మంత్రులు ఆయా ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు మనకు నీరు లేకుండా చేసి మన జీవన ప్రమాణాలు పెరగకుండా చేశారని మన జిల్లా నుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఈ అన్యాయ నిర్వహణలో భాగమైనారని తప్పితే దిన్ని నిలువరించడానికి చిన్న ప్రయత్నం కూడా చేయడం లేదని ఇప్పటికైనా అప్పర్ ప్లాట్ దిగవ రైతాంగానికి ఎగవన అప్పర్ ప్లాట్ రైతంగనికి మధ్య వివాదాలు తలెత్తకుండా చంద్రసాగర్ రిజర్వాయర్ ఆధారంగా నీరు లిఫ్ట్ చేసి అప్పర్ ప్లాట్ భూముల కు సాగునీటి వసతి కల్పించాలని భూగర్భ జలం లోతులోకి వెళ్లిపోయి చిలుము నీరు మాత్రమే దొరుకుతున్న అపర్ ప్లాట్ ప్రజలు తాగునీటి సమస్య పరిష్కరించాలని ఈ సమస్య సౌర గిరిజన వికాస పథకంతో తీరాదని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం సమగ్రంగా వెంటనే ఒక ప్రత్యేక పథకంగా చంద్రసాగర్ అమ్రాబాద్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని గత 3 దశాబ్దాలుగా కరువు వ్యతిరేక పోరాట కమిటీ పాలమూరు అధ్యయన వేదిక అప్పర్ ప్లాట్ ప్రజల సమస్యల పరిష్కార కృషిలో భాగమవుతుందన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీ డంప్ యార్డ్ ఆధునీకరణ హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫ్‌రాజ్ అహ్మద్ సహకారంతో రూ.18 కోట్ల నిధులు మంజూరు: జగ్గారెడ్డి





**ఖైరతాబాద్ ఆగస్టు 23( నవభూమి ప్రతినిధి)–** సంగారెడ్డి మున్సిపాలిటీ డంప్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సమీక్ష సమావేశంసంగారెడ్డి మున్సిపాలిటీ కి డంప్ యార్డ్ సమస్య పై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో సమీక్ష సమావేశం లో చర్చించిన జగ్గారెడ్డి.చెత్త ను సెగ్రిగెట్ చేయడానికి ఉన్న టెక్నాలజీ, డీపీఆర్ సిద్దంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారుల ను ఆదేశించిన కలెక్టర్, చెత్త ను శుద్ధి చేయటానికి హెవీ మిషనరీ అవసరం పడుతుందని జగ్గారెడ్డి కి వివరించిన అధికారులు డంప్ యార్డ్ లో ఎప్పటికప్పుడు చెత్తను శుద్ధి చేసే అత్యాధునిక టెక్నాలజీ వినియోగించాలని , అందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న, ఇతర మున్సిపాలిటీ ల్లో అమలవుతున్న పద్దతులను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి హెచ్ ఎం డి ఎ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ సహకారం తో డంప్ యార్డ్ ను ఆధునీకరించేందుకు 18 కోట్లు నిధులు మంజూరు చేయిస్తానని అధికారుల కు తెలిపిన జగ్గారెడ్డిడంప్ యార్డ్ నిర్వహణ, చెత్తను శుద్ధికరించడానికి అవసరమైన నిధులను తెచ్చేందుకు తాను కృషి చేస్తానని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్దం చేయాలని అధికారుల ను కోరిన జగ్గారెడ్డి

## వినాయక చవితిని అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ –నవభూమి:** జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీష్నర్ జగన్ అధ్యక్షతన గణేష్ నిమర్జనోత్సవ కార్యక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తలెత్తబోయే సమస్యలు మరియూ చేయవలసిన ఏర్పాట్ల విషయమై జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్లో జిహెచ్ఎంసి,లా అండ్ ఆర్డర్ పోలీస్,ట్రాఫిక్ పోలీస్, ఆర్,అండ్,బి,ఆరోగ్య.టీజిఎస్పి డిసిఎల్ సభ్యులతో గణేష్ ఉత్సవ కమిటీ మరియు వివిధ కాలనీల అసోసియేషన్ వారిచే సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సలహాలు సూచనలు స్వీకరించి సమస్యలకు పరిష్కరించవలసిన వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే గారు ఆదేశాలు జారీ చేశారు, సమావేశంలో పాల్గొన్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ఇతర సభ్యులు, 14 రోజులు జరిగే గణేష్ నిమర్జన కార్యక్రమం కాప్రా చెరువు చర్లపల్లి చెరువు ప్రాంతాల్లో నిమర్జనం ఏర్పాట్లు,హైటెన్షన్ రోడ్లలో గుంతలు లేకుండా పూడ్చుడం,పనులు త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు,ఏ ఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి,మీర్పేట్ కార్పొరేటర్ ప్రభుదాస్,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి,వివిధ శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.




## తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబా నియామకం

**హైదరాబాద్,ఆగస్టు 23,(నవభూమి న్యూస్ ):** తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకం. శుక్రవారం రోజున హైదరాబాద్ పట్టణంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న సానాది సాయిబాబ.ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు సానాది సాయిబాబ మాట్లాడుతూ... రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేస్తానని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అంతవరకు పోరాడుతామని, అంతిమంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాల వారికి పొందుపరిచినటువంటి హక్కుల సాధనకై నా నిరంతర పోరాటం ఉంటుందని తెలిపారు. నన్ను నమ్మి నాకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా



నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్,రాష్ట్ర యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఇంచార్జ్ వనం రమేష్,దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బయ్యారం రాజన్న, తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్‌లోని సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల
- సిసి రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి:కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ –న భూమి:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రశాంత్ నగర్ కాలనీలో సుమారు 18 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని,నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్,చేర్యాల శ్రీనివాస్,మాస శేఖర్, బాలకృష్ణ గౌడ్,శ్యామ్,బీరప్ప గడ్డ బాలు,బంటి గౌడ్,ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్,జివిస్ కృష్ణ స్వామి, ముత్యం రెడ్డి సుబ్బారెడ్డి,శాస్త్రి,లక్ష్మీ భూమేష్,విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## భావితరాల కోసం 'మూసీ' ప్రక్షాళన చేసి తీరుతాం

- నీటి వనరుల పరిరక్షణలో రోల్ మోడల్‌గా తెలంగాణ
- ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది
- ఐటీపీఐ సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబుు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23 :** 'సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారు. మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోంది. భావి తరాల కోసం ప్రక్షాళన చేసి తీరుతాం. వెనక్కి తగ్గేదే లేదు. నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతాం' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా(ఐటీపీఐ) తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి – ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం,భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీపీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో–ఆర్డినేటర్(టెక్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీపీఐ – తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ హరి చందన దాసరిని కలిసి వినతి పత్రం సమర్పించిన జై గణేష్ భక్తి సమితి నేతలు



**ఖైరతాబాద్ ఆగస్టు 23 (నవభూమి ప్రతినిధి):**–హైద్రాబాద్ డిస్టిక్ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ హరి చందన దాసరి మేడమ్ గారిని జై గణేశ భక్తి సమితి నేతలు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. మట్టి వినాయకులను విషయం లో చర్చ జరిగింది .శోభా యాత్ర , వివిధ అంశాల పై చర్చించారు ఈ కార్యక్రమంలో కె. ఎస్. ఆనంద్ రావు చైర్మన్ జై గణేశ భక్తి సమితి ఎ. జైన్ కుమార్ ప్రెసిడెంట్ జాతీయ వ్యస్థాపకులు వన్నెల శ్రీదేవీ గౌడ్, కె.మహేష్, ఎల్. రవి కాంత్,కోటి రెడ్డి, సునీత, గుండడం, భిక్ష పతి, ఎన్. శ్రవణ్ కుమార్, హరి పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

### సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 23:(నవభూమి ప్రతినిధి)**ఒక తరం నిరంతరం కమ్యూనిజం కోసం పోరాడిన వ్యక్తి కమ్యూనిస్టు పార్టీ యోధుడు మార్స్ ఇజాన్ని ఆవహించిన గొప్ప మేధావి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు అని భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్బంగా వారు నిజాంపేట్లోవారిఫొటోకుపువ్వులమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది.అనంతరంవారుమాట్లాడుతు కమ్యూనిస్టు సూత్రాలని పటించిన అనుభవశాలి నేటి తరం యువతకు మార్గదర్శకుడు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అని అన్నారు. నీ మాట నేటి తరానికి ఒక తూట అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా అలాగే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి పని చేశారు అని అన్నారు. రెండుసార్లు ఉమ్మడి నల్గొండ ఎంపీగా చేసి నిరంతరం పేద ప్రజలకు కోసం సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసిన యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం కమ్యూనిజానికి తీరని లోటు అని అన్నారు. వారి ఆశయాసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, విప్లవ వీరుడా అందుకో విప్లవ జోహార్లు అని అన్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ యాదయ్య, టి.దస్తగిరి, శ్రీను, తరుణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను కేవలం ఆటలుగా కాకుండా

# మంచి కెరీర్‌కి మార్గంగా చూడాలి

- అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్
- సెయింట్ ఆండ్రూస్ స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ శిక్షణా తరగతులు ప్రారంభం
- క్రీడలు క్రమశిక్షణతో పాటు కెరీర్‌కి మార్గం చూపుతాయి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23 :** క్రీడలను కేవలం ఆటలుగా కాకుండా, మంచి కెరీర్‌కి మార్గంగా కూడా చూడాలని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్ సూచించారు. నగరంలోని బోయిన్‌పల్లిలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టెర్రీ పీలాన్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీలాన్ మాట్లాడుతూ, విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలలో మక్కువ పెంచుకోవాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణను అలవర్చడమే కాకుండా భవిష్యత్తుకు ఎన్నో అవకాశాలను అందిస్తాయన్నారు. క్రీడలతో వ్యక్తిత్వ వికాసం కలుగుతుందన్నారు. క్రీడా రంగంలో ప్రతిభ కనబరిస్తే ప్రపంచస్థాయి వేదికలపై వెలుగొందే అవకాశం ఉంటుందని పీలాన్ పేర్కొన్నారు. సౌత్ యునైటెడ్ క్లబ్ లక్ష్యం

దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రతిభను వెలికితీసేందుకు, ప్రోత్సహించేందుకు సౌత్ యునైటెడ్ క్లబ్ అనేక పాఠశాలలతో కలసి ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. మంచి కోచింగ్, క్రమబద్ధమైన శిక్షణ ఉంటే మన దేశంలోనూ ప్రపంచ స్థాయి ఆటగాళ్లు పుట్టుకొస్తారని స్పష్టం చేశారు.

**టెర్రీ పీలాన్ ఫుట్‌బాల్ ప్రయాణం...**

ఐర్లాండ్‌కు చెందిన టెర్రీ పీలాన్ మాంచెస్టర్ సిటీ, చెల్సీ, ఎవర్టన్ వంటి ప్రముఖ క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరఫున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994 ఫిఫా వరల్డ్ కప్‌లో పాల్గొన్నారు. ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు కోచ్‌గా సేవలందించారు.

**పవర్‌పాయింట్ ప్రజెంటేషన్... బెలూన్స్ విడుదల**

ఈ కార్యక్రమంలో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్ క్లబ్ లక్ష్యాలు, ప్రణాళికలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ పీలాన్ బెలూన్స్‌ను గాలిలోకి వదలి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రత్యేకంగా నిర్వహించిన ట్రైనింగ్ సెషన్‌లో విద్యార్థులు పీలాన్‌తో కలిసి ఫుట్‌బాల్ నైపుణ్యాలను అభ్యసించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు.

## సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించి ఎర్రబెల్లి సతీష్ రావు

- డ్రైనేజీ సమస్య వెంటనే పరిష్కరించాలి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని124వ డివిజన్లో ఎన్‌టీఆర్ నగర్, చాలీస్ మఖాన్‌లో నెలలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్య స్థానికులకు కష్టాలను తెచ్చిపెడుతోంది. కాలుష్యజలాలు పొంగి రోడ్లపై ప్రవహిస్తుండటంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలోకీ చెత్త నీరు చేరడంతో ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు శుక్రవారం సమస్యాత్మక ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రీతి, ఫజల్, ఫరీదా బేగం, లక్ష్మి, రాములు గౌడ్, జగదీష్, మాధవరెడ్డి, సాయి పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, నవభూమి, ఆగష్టు 23:** నగరంలోనీ కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ శనివారం తెలిపారు.. ఐసెట్ 2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 25 ఆగష్టు న ప్రారంభం కానున్న వెబ్ ఆప్షన్స్ లో తమ కళాశాల కోడు 'కేయూ కేహెచ్ ఎస్ఎఫ్' ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని ఎంబీఏ కోర్సులో సీటు పొందాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 94406 52571, 99122 63863, 9391 432797 నంబర్లను సంప్రదించాలాన్నారు.



# శ్రీరామ కమ్యూనిటీ బస్తీ సమస్యలు పరిష్కరించాలి

### కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ కోరిన కాలనీవాసులు



అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23: వెంకటాపురం శ్రీరామ కమ్యూనిటీ బస్తీ సమస్యలు పరిష్కరించాలని వాసులు కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ని కలసి మెమోరడం సమర్పించారు. శనివారం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ కలిసి బస్తీ డ్రైనేజీ రీమోడలింగ్ మరియూ సీసీ రోడ్లు వేయాలని వినతి పత్రం అందజేసారు. కార్యక్రమం లో బస్తీ అధ్యక్షులు పీఎం శంకర్,జయశేఖర్,సత్యనారాయణ,అశోక్,రాజు,మురళీ,మురళీ,మురళీలు పాల్గొన్నారు

# పిడబ్ల్యుడిఎస్ ద్వారా లింగమార్పిడి వ్యక్తులకు సర్టిఫికెట్లు

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23 : వ్యక్తుల సాధికారత విభాగం, హైదరాబాద్ వన్డే స్టేట్ లెవల్ క్యాంప్‌ను నిర్వహిస్తుంది, ప్రత్యేకంగా రాష్ట్రంలోని లింగమార్పిడి వ్యక్తులకు "ట్రాన్స్‌జెండర్ ఐడెంటిటీ సర్టిఫికేట్ ఆఫ్ ఐడెంటిటీ సర్టిఫికేట్" ఆధార్ సేవలను 10.30 నుండి 26.08.2025 న ట్రాన్స్‌జెండర్‌కు అందిస్తారు డైరెక్టర్ వద్ద నుండి సాయంత్రం 5.30 వరకు, పిడబ్ల్యుడిఎస్, సీనియర్ సిటిజెన్స్ అండ్ లింగమార్పిడి వ్యక్తులు, నల్గొండా ఎక్స్ రోడ్లు, మాలాక్పెట్, హైదరాబాద్ డిపార్ట్మెంట్ ఫర్ డిపార్ట్మెంట్ ఆఫ్ పిడబ్ల్యుడి





# తుర్కయంజాల్‌లో హైడ్రా కూల్చివేతలు

### కబ్జాల చెర వీడిన పార్కు స్థలం

అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 23 (నవభూమి ప్రతినిధి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు శ్రీ సూర్య సాయి నగర్ కాలనీలో సర్వేనెంబర్ 201లోని 482 గజాల పార్కు స్థలంలోని ఆక్రమణలను హైడ్రా ఇన్స్పెక్టర్ తిరుమలేశ్ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు. 201 సర్వే నెంబర్ లో 283, 284 ప్లాట్లు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పై 2018 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ అయిందని హైడ్రా అధికారులు తెలిపారు. అనంతరం 482 గజాల పార్కు స్థలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి సంబంధించిందని మున్సిపల్ అధికారులు బోర్డు ను పాతారు. పార్క్ స్థలాన్ని కాపాడినందుకు శ్రీ సూర్య సాయి నగర్ కాలనీవాసులు హైడ్రా అధికారులకు, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల సీఐ రవికుమార్, ఎస్ఐ నోయల్ రాజ్, హైడ్రా సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం-

# సూపర్‌వైజర్‌పై ఐరన్‌రాడ్ పడి దుర్మరణం



కుత్బుల్లాపూర్ - ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి) శివకుమార్ తండ్రి రామ్ అవుతర్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అనే వ్యక్తి సూరారం పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు అతని కజిన్ బ్రదర్ అయిన అరవింద్ కుమార్ భగీరథీ లేట్, వయస్సు 22 సంవత్సరాలు అతను తన స్వస్థలం అయిన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం నుండి ఒక సంవత్సరం క్రితం జీవనోపాధి కోసం సూరారం విలేజ్ కి వచ్చి బిల్డింగ్ నిర్మాణ పనుల సూపర్వైజర్ గా మల్లారెడ్డి హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 21,మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న గర్ల్స్ హాస్టల్ బిల్డింగ్ వెనకాల కొత్తగా నిర్మిస్తున్న మరొక గర్ల్స్ హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో అతనిపై ఆకస్మాత్తుగా నాలుగవ అంతస్తు నుండి ఒక పెద్ద కాంక్రీట్ ఐరన్ పైపు పైనుండి జారి కింద పడి అతనికి తగలడంతో అతని తలకు తీవ్రమైన రక్త గాయమై అక్కడే పడిపోగా వెంటనే అతనేని మల్లారెడ్డి ఆసుపత్రిలోచికిత్సనిమిత్తంచేర్పించగా , చికిత్స పొందుతూ తేదీ. 22-08-2025 నాడు అందాజా ఉదయం అందాజా 5 గంటల సమయంలో అరవింద్ కుమార్ చనిపోయినాడు. ఈ సంఘటనలో బిల్డింగ్ కాంట్రాక్టర్ మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకపోవటం వల్ల అరవింద్ కుమార్ మృతి చెందినాడు. ఇట్టి విషయం పై సూరారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి మృతుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి పంపించి దర్యాప్తు చేపట్టడం జరిగినది.


# కబ్జాదారులకు అండగా కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు

## బిజెపి డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత ఆరోపణ

- సర్వే నెంబర్ 12లో జరుగుతున్న భూకబ్జాలపై కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు మొద్దు నిద్ర
- కబ్జాదారుల కొమ్ముకాస్తున్న - రెవెన్యూ అధికారులు - సిబ్బంది,
- భూ కబ్జా దారుడిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు,



కుత్బుల్లాపూర్- ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో గల సర్వేనెంబర్ 12 లో జరుగుతున్న కబ్జాలను తాసిల్దార్ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కి సంబంధించిన సర్వేనెంబర్ 12 లో సుమారు 4 ఎకరాల ప్రభుత్వ స్థలం అన్యకాంతం అయిందని గత నెల 16,న స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కానీ ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికిగురిచేస్తుంది. కబ్జాదారులు రెవెన్యూ అధికారులు కుంభకోణం వందల కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని అన్యకాంతం చేస్తున్నారా. వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం ఒక బడా బాబుగా చెప్పుకునే కబ్జాదారుడు కబ్జా చేశాడని ఆధారాలతో సహా మీకు ఇచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఆ స్థలంలో వెలిసిన టీ స్టాల్ కంటైనర్ మరియు కాంపౌండ్ వాల్ నిర్మించిన దానిని ఎందుకు తొలగించడం లేదు. ఎడి సర్వే నిర్వహించి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి దాన్ని కాపాడడంలో మీకు గల


భారతీయ జనతా పార్టీ
125 డివిజన్, గాజులరామారం
వినతిపత్రం

ఇబ్బందులు ఏంటి. సరే, మేము కబ్జా జరిగిన స్థలం మీరు ప్రభుత్వ స్థలం కాదు అనిఅంటున్నారు అదే నిజం అనుకుందాం సర్వేనెంబర్ 12 లో గల 4 ఎకరాల ప్రభుత్వ స్థలం ఎక్కడో చూపించండి. గత రెండు సంవత్సరాలుగా గతంలో ఉన్న ఎమ్మార్వో-ఆర్ఐ కి అనేకమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వాళ్ళ పట్టించుకోలేదని విమర్శించారు. .కొత్తగా వచ్చిన తాసిల్దార్ వారి బాటలోనే నడుస్తున్నట్టు ఉన్నారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెవెన్యూ అధికారులు కబ్జాదారున్ని ప్రోత్సహిస్తున్నారా లేదా కబ్జాదారుడు రెవెన్యూ అధికారులను కంట్రోల్ చేస్తున్నారా అర్థం కాని పరిస్థితి ఉంది, కుత్బుల్లాపూర్ లో, ఇవేవీ కావు రాష్ట్రంలో అధికారంలో ఉన్న నాయకులు గెలిచిన ఎమ్మెల్యే వీళ్లిద్దరిని ప్రోత్సహిస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది,దానికై మళ్లీ స్థానిక గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో మరొకసారి తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నియోజకవర్గ ప్రజలకు ఇప్పటికీ అర్థం కాని విషయం ఏమిటంటే బిఆర్ఎస్ హైట్రిక్ ఎమ్మెల్యేగా చెప్పుకుంటున్న కెపి వివేకానంద స్కూల్ పిల్లల సాక్షిగా కలెక్టర్ సాక్షిగా ఆర్డీవో సాక్షిగా అప్పుడు ఉన్న ఎమ్మార్వో సాక్షిగా ఆ స్థలంలో హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రభుత్వ స్థలం కాకపోతే ప్రైవేట్ స్థలంలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించారు ఎమ్మెల్యే గారైన చెప్పాలన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ - ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని ఆకాశ్ లేఅవుట్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శమీర్ పెట్ ప్రకాష్ రావు, రేవంత్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి, హరి వర్ధన్, కాలనీవాసులు అజిత్ రామారావు, రామకృష్ణ, సత్య వంశీకృష్ణ, సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, మణిదీప్, వెంకట్, సంజీవరెడ్డి, అంజాద్, నర్సింగరావు, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



## చదువుకోసం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థికి చేయునిచ్చిన పుప్పాల భాస్కర్



కుత్బుల్లాపూర్- ఆగష్టు 23:(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గం సుభాష్ నగర్‌కు చెందిన ఎంవినోద్ కుమార్ , మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ గ్రామానికి చెందినవారు. చదువు నిమిత్తం సుభాష్ నగర్‌లో స్థిరపడి, ఇప్పటికే ఎంఎస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రస్తుతం పై చదువులకై బయో కెమిస్ట్రీలో సిఎస్ఐఆర్ కోర్సు చేయడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, అవసరమైన పుస్తకాలు కొనలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయాన్ని సూరారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ దృష్టి వినోద్ తేగా, భాస్కర్ వెంటనే స్పందించి కావలసిన పుస్తకాలను తెప్పించి వినోద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతువినోద్ తన చదువును ఆపేస్తున్నాడనే విషయం తెలిసి నాకు చాలా బాధ కలిగింది. ఆయన మా పార్టీ కార్యకర్త కాకపోయినా, సహాయం లభిస్తుందనే విశ్వాసంతో నన్ను సంప్రదించారు. మానవతా దృక్పథంతో కావలసిన పుస్తకాలను అందజేశాను. భవిష్యత్తులో వినోద్ ఉద్యోగం పొందిన తర్వాత, ఆయన కూడా పదిమంది పిల్లలకు సహాయం చేస్తే సమాజానికి ఉపయోగం జరుగుతుందన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్





కుత్బుల్లాపూర్ - ఆగష్టు 23:(నవభూమి ప్రతినిధి)గాజుల రామారం డివిజన్ ఒక్షిత్ హిల్ వ్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్నిమర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో వీధి దీపాలను ఏర్పాటు చేయని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఒక్షిత హిల్ వ్యూ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే మంజీరా నీటి సరఫరాతో పాటు సిసి రోడ్డు పనులను చేపట్టి పూర్తి చేశామని, రానున్న రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కృష్ణ గౌడ్, సలహాదారులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగరాజు, అరుణకుమారి, ప్రధాన కార్యదర్శి టీవీఎన్.కుమార్, సంయుక్త కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కె. శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి కెవి. విజయ్ కుమార్, ఐటీ వింగ్ కృష్ణ సాగర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సురేందర్, కమలాకర్ రెడ్డి, స్మృతి రంజాన్, చంద్రమోహన్, షేక్ ఖలీల్, ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ పద్ధతుల్లోనే వినాయక ఉత్సవాలు జరపాలి

### ■ ఉత్సవ నిర్వాహకులకు గోగులపాటి కృష్ణమోహన్ పలు సూచనలు



కుత్బుల్లాపూర్- ఆగష్టు 23:,(నవభూమి ప్రతినిధి)ఆగష్టు 27వ తేదీ బుధవారం వినాయక చవితి జరగనుంది. ఉదయం 4.30 గంటల నుండి సిద్ధి వినాయకపూజచేయుటకుశుభప్రదమైన సమయమని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 7, ఆదివారం రాత్రి 9.56 నిమిషాలకు చంద్రగ్రహణం సంభవించనుందని, అందువల్ల వినాయక ఉత్సవాలను 13 లేదా 21 రోజులు నిర్వహించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. భక్తులు 9 లేదా 11 రోజులపాటు మాత్రమే వినాయక ఉత్సవాలుజరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

మండపాల వద్ద వేద మంత్రోచ్ఛరణలు, వేదపండితుల ఆశీర్వచనాలు, శ్లోకాలతో వాతావరణాన్ని పవిత్రంగా ఉంచాలని, సాంప్రదాయ దుస్తులతోనే పూజల్లో పాల్గొనాలని సూచించారు. డిజేలు, డిస్కోలకు బదులుగా శాస్త్రీయ నృత్యాలు, హరికథలు, కోలాటాలు, భక్తిరస పాటలు, సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యంఇవ్వాలని,అంతరించిపోతున్న కళలకు వేదిక కల్పించి కళాకారులను, చిన్నారులను ప్రోత్సహించాలని కోరారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసే చోట భద్రతా చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. శబ్ద కాలుష్యం, పర్యావరణ కాలుష్యం నియంత్రణలో భాగంగా మట్టి గణేశ విగ్రహాలకే ప్రాధాన్యం ఇవ్వాలని, ప్లాస్టిక్, థర్మాకోల్ విగ్రహాలను వాడరాదని స్పష్టం చేశారు. ప్రతిష్ఠ, నిమజ్జన కార్యక్రమాలలో శాంతిభద్రతలు కాపాడేలా నిర్వాహకులు, భక్తులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

నిమజ్జనం రోజున కోలాటాలు, భజనల ఊరేగింపుతో సాంప్రదాయ మేళాలు శోభాయమానంగా సాగాలని సూచించారు. చంద్రగ్రహణం సెప్టెంబర్ 7న ఉండటంతో, అందుకు ముందుగానే నిమజ్జనం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పండుగను భక్తి ప్రాధాన్యంతో మద్యం, మాంసం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి జరుపుకోవాలని, అన్నదానం, రక్తదానం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చిన్నారులకు వినాయక గాథలు, వ్రత ప్రాధాన్యం వివరించే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలకు సనాతన సంప్రదాయాలను చేరవేయాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు.

## లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ - ఆగష్టు 23:(నవభూమి ప్రతినిధి)పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/-సిఎం సహాయనిధి సిఎం ఆర్ ఎఫ్ మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ కళావతి నగర్ వాసులు ఎస్ మణెమ్మ గారికి రూ . 52,500/-, 127 డివిజన్ గురుమూర్తి నగర్ వాసులు మొహమ్మద్ ఇషాక్ అహ్మద్ కి 60,000/-, బాచుపల్లి వాసులు సరస్వతి గారికి రూ 60,000/- %జవీ=ఖీ%-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు, డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిక్షపతి, కరణ్, చందు, రహీమ్, ఖలీమ్, సురేందర్ రెడ్డి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం.. ఆందోళనకు సిద్ధం

### ■ ఛలో కలెక్టరేట్‌కు పిలుపు




మేడ్చల్ - ఆగష్టు 23:(నవభూమి ప్రతినిధి)ఘట్ కేసర్ సహకార సంఘంలో ఋణాలు పొందిన దాదాపు 1,200 మంది రైతులకు ప్రభుత్వం వెంటనే ఋణమాఫీ అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఘట్ కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ లోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారంనాడు రైతు ఋణ మాఫీ సాధన సమితి సమావేశం జరిగింది. సమితి కన్వీనర్ కంట్లం గౌరిశంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సొసైటీ చైర్మన్ రాంరెడ్డి తో పాటు పలువురు డైరెక్టర్లు, మాజీ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులుపాల్గొనిమాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం రుణమాఫీ చేసినట్టు ప్రకటించిందని అందరికీ రుణమాఫీ జరిగినట్టు సీఎం రేవంత్ సహా మంత్రులు చెబుతున్నారని, సొసైటీ లో 1,200 మంది రైతులు మాత్రం తమకు రుణమాఫీ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వ్యవసాయ కార్యాలయాలు, సొసైటీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ. 2 లక్షలలోపు రుణం తీసుకున్నా తమకెందుకు కావడం లేదంటూ అధికారులను వారు ప్రశ్నించారు. ఆన్ లైన్ సాంకేతిక కారణాలు చెబుతూ అధికారులు దాటవేస్తున్నా, అన్నదాతలు మాత్రంఅయోమయంలో పడ్డారు. ఋణ మాఫీ అవుతుందని ఎంతో ఆశతో ఉన్నారు. వారి ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. తమకు మాఫీ ఎందుకు కాలేదో తెలియడం లేదంటూ పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు మాత్రం మంత్రులను, అధికారులను కలిసి ఋణమాఫీ చేయాలని విజ్ఞప్తి చేశామని చెబుతున్నారని ఇంకా ఎప్పుడూ అమలు చేస్తారని వాపోయారు. ఋణమాఫీ సాధన సమితి ద్వారా పార్టీలకతీతంగా రైతులు పోరాటం చేయాలని సందర్భంగా నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ట్రాక్టర్లలో వెళ్ళి వినతి సమర్పించి మాఫీ కోసం నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు. సొసైటీ డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, గోపు బాల్ రాజ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్, జేఎసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ సాయిరెడ్డి, దామోదర్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మురళి, సంజీవరెడ్డి, బిక్షపతి, నరేశ్, గోపాల్ రెడ్డి, వీరేశం, శ్రీనివాస్ గౌడ్, హరినాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తాం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 23:**(నవభూమి ప్రతినిధి)కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ కాలనీ ఎన్క్లేవ్ నందు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జయభేరి పార్క్ కాలనీ విసి హెూమ్స్ లో నిర్వహించిన స

## ఎంప్లాయ్‌మెంట్ అధికారులతో సమీక్ష



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 23** :సెక్రటేరియట్ ఈ రోజు సెక్రటేరియట్‌లో లేబర్, ఎంప్లాయి మెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహిం చిన కార్మిక గనుల శాఖ మంత్రివ ర్యులు డా. వివేక్ వెంకటస్వామి. రాష్ట్రంలో ఉద్యోగావకాశాల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి, విదేశీ ఉపాధి అవకాశాలపై మంత్రివర్యులు సమగ్రంగా సమీక్షించారు. అధికారులకు తగిన సూచనలు చేస్తూ, ప్రతి ఒక్క ఉద్యోగార్థికి సహకారం అందేలా కృషి చేయాలని ఆదేశించారు.

## రేపటి నుంచి2 రోజుల పాటు ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23:**-ఆది సోమవారాల్లో ఢిల్లీ అసెంబ్లీ భవనంలో జరగనున్న కాన్ఫరెన్స్.. రెండు రోజుల సదస్సును ప్రారంభించనున్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా.. సోమవారం ముగింపు కార్యక్రమానికి హాజరు కానున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా.. కాన్ఫరెన్స్ కు హాజరు కానున్న 32 మంది స్పీకర్లు, పలువురు డిప్యూటీ స్పీకర్లు, కౌన్సిల్ చైర్మన్ లు డిప్యూటీ చైర్మన్ లు.. ఈరోజు ఢిల్లీకి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆధ్వర్యంలోని తెలంగాణ శాసనమండలి బృందం. బృందంలో శాసన పరిషత్ డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు.

## మేడ్చల్ కోర్టులో కూకట్ పల్లి బాలిక హత్య కేసు నిందితుడు



**మేడ్చల్, -ఆగస్ట్ 23:**(నవభూమి ప్రతినిధి )రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన కూకట్ పల్లి బాలిక హత్య కేసు నిందితుడి ని శనివారం సాయంత్రం మేడ్చల్ లోని జువైనల్ కోర్టులో హాజరు పరిచారు. పోలీసుల పటిష్ట బందోబస్తుల మధ్య కోర్టులో హాజరు పరిచారు. నిందితుడు మైనర్ కావడంతో జువైనల్ హెూం కు తరలించాలని జడ్జి ఆదేశించడంతో నిందితుడిని జువైనల్ హెూం కు తరలించారు.

# సజావుగా గణేశ్ ఉత్సవాలు

- నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు:సీపీ సుధీర్ బాబు ఐపీఎస్
- గణేష్ ఉత్సవాల బందోబస్తుపై అధికారులతో రాచకొండ సిపి వీడియో కాన్ఫరెన్స్



**ఉప్పల్ -నవభూమి:**త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ సుధీర్ బాబు, ఐపీఎస్. అధికారులతో సిపి ఆఫీసు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారికి సూచనలు, దిశానిర్దేశం చేశారు.కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని,ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు,జీహెచ్ఎంసీ,అగ్నిమాపక శాఖ,నీటి పారుదల శాఖ, వైద్యశాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని,శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలని,సీసీటీవీలను విస్తృతంగా వినియోగించాలని, విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.మండపాల్లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా చొరవ తీసుకొవాలని,కరెంట్ షాక్ కొట్టకుండా మండపాల వద్ద ప్లాస్టిక్ పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొవాలని ఆదేశించారు.రౌడీ షీటర్, సంఘ విద్రోహశక్తులమిద మీద నిఘా ఉంచాలని సూచించారు.వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలందరూ గణేశ్ ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని,గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్,సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.అదేవిధంగా రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు.నిమజ్జనం సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో ముందుగానే చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు,శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు. గణేష్ వేడుకలను నిర్విఘ్నంగా, ఘనంగా, గౌరవప్రదంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భద్రతాపరంగా పోలీసులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నారన్నారు.ఈ సమావేశంలో డీసీపీ ఎస్బి జి నరసింహ రెడ్డి, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు,డీసీపీ అడ్మిన్ ఇందిరా,అడిషనల్ డీసీపీ అడ్మిన్,ఎస్బి,సీసీఆర్బి ఏసిపిలు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# సహస్ర హత్య దారుణం.. కఠిన చట్టం రావాలి

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్
- కూకట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు వివరాలు అడిగి తెలుసుకున్న కేఏ పాల్





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23:** కూకట్ పల్లి సంగీత్‌నగర్‌లో ఐదు రోజుల క్రితం సంచలనం సృష్టించిన 10ఏళ్ల సహస్ర హత్య కేసు వివరాలను తెలుసుకోవడానికి ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ శనివారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సహస్ర తల్లి, తండ్రితో కలిసి స్టేషన్‌కు వచ్చిన ఆయన, సిఐ కెవి సుబ్బారావుతో హత్య ఘటనపై వివరణ తీసుకున్నారు. తర్వాత కేఏ పాల్ మీడియాతో మాట్లాడుతూ...ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రత్యేక చట్టం అవసరం అన్నారు. బెట్టింగ్ యాప్‌లను నిషేధించడానికి ఎలా చట్టం తీసుకువచ్చారో, అలానే సహస్ర చట్టం కూడా తెచ్చుకోవాలని కోరారు. దీనిపై సుప్రీం కోర్టులో పోరాటం చేస్తామని వెల్లడించారు. స్పీడ్ కోర్టులో విచారణ చేయాలి... సహస్రను హత్య చేసిన నిందితుడికి 14 ఏళ్లు వచ్చినా, ఈ కేసు స్పీడ్ కోర్టులో విచారణ జరగాలన్నారు. ఆ బాలుడికి ఫోన్ ఎవరిచ్చారు? ఫోన్‌లో క్రైమ్ ఎపిసోడ్స్ ఎలా చూశాడు? వీటిపై విచారణ జరగాలని కోరారు. ఇందులో తల్లిదండ్రుల పాత్ర ఎంతవరకు ఉందో పోలీసులు తెలుసుకోవాలని కేఏ పాల్ అన్నారు. అంతేకాకుండా సమాజంలో క్రైమ్ బేస్డ్ మూవీస్, సిరీస్‌లు పెరగడం వల్ల చిన్నారులు, యువతలో హింసాత్మక ధోరణి పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కంటెంట్ ల వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఈ ఘటనపై ప్రత్యేక చట్టం వచ్చే వరకు పోరాడుతాం అని స్పష్టం చేశారు. తల్లిదండ్రుల ఆవేదన... సహస్ర తల్లి రేణుక కన్నీరు పెట్టుకొని మాట్లాడుతూ...మా పాపకు జరిగిన దారుణం మరెవరికి జరగకూడదని వేడుకున్నారు. ఇటువంటి నిందితులకు కఠిన శిక్షలు విధించేలా చట్టం తీసుకురావాలన్నారు. నిందితుడిని వదిలేస్తే ఇలాంటి ఘటనలు పెరిగిపోతాయన్నారు. మా పిల్లలను రూపాయి రూపాయి కూడ బెట్టుకుని పెద్ద చేసుకున్నాం. ఈ సంఘటన మాకే జరగాలా అని ఆవేదన వ్యక్తం చేసింది. చిన్న వయసులోనే ఇలాంటి నేర ఆలోచనలు వారికి ఎలా వస్తున్నాయో అర్థం కావడం లేదని, నా పాప ఏం పాపం చేసిందని, అంత కసితో ఎందుకు పొడిచాడు ? అంటూ రోదించింది.

# ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)**పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు.

# ప్రజా నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## సిపిఐ నాయకుల ఘన నివాళులు

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించినటువంటి కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని ఒక గొప్ప మేధావిని పోరాట స్ఫూర్తిని ఇచ్చిన గొప్ప నాయకుడిని నేడు దేశం కోల్పోయిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ యూసుఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, కే స్వామి లు నేడు సురారం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద, షాపూర్ నగర్ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, మాజీ సాయం కార్యదర్శి దుర్గయ్య, సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, శాఖ కార్యదర్శులు ఏం సహదేవరెడ్డి, శ్రీనివాస్ చారి, కే వెంకటేష్, సీనియర్ జర్నలిస్ట్ దప్పు రామస్వామి, ప్రజానాట్యమండలి కార్యదర్శి బాబు,ఇమామ్, కృష్ణ,నరసింహ, జానకిరామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారులి.






# దళితులకు వరంగా రాజీవ్ కళ్యాణ మండపం

- రూ.కోటి 27లక్షలతో సాగుతున్న పనులను పరిశీలించిన రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:**ఉప్పల్ లోని దళితులకు త్వరలోనే రాజీవ్ కళ్యాణ మండపం అందుబాటులోకి రానుంది. హరిజన బస్తీలో రూ.కోటి 27 లక్షలతో రాజీవ్ కళ్యాణ మండపం నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి.కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం మండప నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మండప నిర్మాణాన్ని గతంలో రూ.42 లక్షలతో చేపట్టారు.ఇటీవల మరో రూ.85లక్షలతో పనులను చేపట్టగా వేగంగా సాగుతున్నాయి.ఈకార్యక్రమంలో డిఈ వేనల్లాగౌడ్,ఏఈ రాజ్ కుమార్,బాకారం లక్ష్మణ్,ఏసూరి యాదగిరి,లింగంపల్లి రామకృష్ణ,ఆకారపు అరుణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్లా ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్,గుండె అశోక్,తోకట నరేష్,తోకట నర్సింగ్,సి డి వెంకటేష్,బకారం వెంకటేష్,తోకట రాజు,బకారం అరుణ్,గుడిస్స రాజు,ఒకాస్ నరేందర్,సీదు గుండె సాయి,గుండె పుణేందర్,మండల్ నాగరాజు,బోడిగ మల్లేష్ గౌడ్,బకారం మల్లికార్జున్,తోకట కన్నా గుండె సాయిలు,ప్రేమ్,అఫ్గల్ పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరతపై మంత్రి తుమ్మల సమీక్ష

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 23 :**....రామగుండం ఎరువుల కర్మాగారం సీ. ఇ ఓ అలోక్ సింఘాల్ ఎన్.ఎఫ్.సీ.ఎల్ సేల్స్ మేనేజర్ రాజేశ్ తో సమావేశం ....రైతులకు అసౌకర్యం లేకుండా తక్షణమే యూరియా సరఫరా చేయాలని ఆర్.ఎఫ్.సీ.ఎల్ ఎండీ కి సూచన ....రాష్ట్రంలో 42వేల టన్నుల యూరియా అందుబాటులో ఉంది రైతులు ఆందోళన చెందవద్దు...మంత్రి తుమ్మల శనివారం నాడు సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ ఎఫ్ సి ఎల్ సీఈఓ శ్రీ అలోక్ సింగాల్ ఎన్ ఎఫ్ సి ఎల్ సేల్స్ మేనేజర్, తెలంగాణ శ్రీ రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగా మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్ ఎఫ్ సి ఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఆర్ ఎఫ్ సి ఎల్ ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే ఆర్ ఎఫ్ సి ఎల్ నుండి గాని, ఎన్ ఎఫ్ సి ఎల్ నుండి గాని రాష్ట్రానికి పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఆర్ ఎఫ్ సి ఎల్ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రిగారు తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని మంత్రి అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

## పేద విద్యార్థులకు మ్యాట్రెస్‌లను పంపిణీ చేసిన

# దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ







**కుత్బుల్లాపూర్- ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)**నవభూమి ప్రతినిధి నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్తాండా-1లోని ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారి సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 100 బెడ్లను పంపిణీ చేసిన దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా విలువలకు పెద్దపీట వేసే ప్రయోజనంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారు చేస్తున్న సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిఎండి దీపక్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మి, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ రవీందర్, సిఎస్ఆర్ ప్రొఫెషనల్ సైక్లిస్ట్ గ్రూప్ భీమ్ సింగ్ నాయక్, సిఎస్ఆర్ అడ్వైసర్ గడిలా ప్రవీణ్, వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, అడ్వకేట్ విజయ గోపాల్ రావు, హెడ్ మాస్టర్లు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, మహేష్ నాయక్, రోషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన

# సాబీర్ పాషకు శుభాకాంక్షలు తెలిపిన యూసుఫ్

**కొత్తగూడెం ఆగస్టు 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి,ప్రజా నాయకులు జిల్లా పార్టీని చాకచక్యంగా నడిపిస్తూ పార్టీ ప్రజాసంఘాల నాయకుల కార్యకర్తల మన్ననలు పొందుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎస్ కే సాబీర్ పాషాకు సిపిఐ 3 టౌన్ ఏరియా కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తూ వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తున్న సాబీర్ పాషా రాష్ట్ర నాలుగవ మహాసభల్లో మూడవసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. ఇంకా పేద ప్రజల పక్షాన నిలిచి సమరశీల పోరాటాలు కొనసాగిస్తూ ఉన్నతమైన పదవులు అధిరోహించాలని యూసుఫ్ ఆకాంక్షించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది: కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్దకు వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళసమస్యలుఅడిగితెలుసుకున్నారు.అనంతరం నాయకులు,ప్రజల నుండివచ్చినఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.సిఎం, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రివర్యుల సుఆలోచన సుపరిపాలన లో భాగంగా ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలన ముందుకు దూసుకెళ్తుందన్నారు..రాష్ట్ర



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమా పథకాలను ప్రజలు సద్వినియోగ పార్చుకోవాలని కోరారు..ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహా స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి :మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్,







**కుత్బుల్లాపూర్- ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహా స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్, కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యతిధిగా హాజరై శ్రీ శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ను ప్రారంభించారు. అనంతరంఅర్చకులమధ్యస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉన్నదాన్నారు. రానున్న రోజుల్లో శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గంప్రజలుఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, ఇంద్రసేన గుప్తా, కూన అంతయ్య గౌడ్, శంకర్ రెడ్డి, పెంటా రెడ్డి, ఆర్ బాలరాజ్, కోన రవీందర్ గౌడ్, యాదగిరి శ్రీరాములు, మహేందర్ రెడ్డి, యాం సాగర్, సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి, విద్యాసాగర్, నరసింహారెడ్డి, దాసరి నరసింహ, లక్ష్మణ్, కోన రాఘవేంద్ర గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, టీవీ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ రెడ్డి, దర్శన్ రెడ్డి, ప్రభు గౌడ్, సుజిత్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, సురేష్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# పదోన్నతి పొందిన జూనియర్ అసిస్టెంట్లకు టీఎన్‌జివో యూనియన్ సన్మానం

**ఖైరతాబాద్ 23 ఆగస్టు (నవభూమి ప్రతినిధి ):**-టీ.ఎన్.జివో సెంట్రల్ యూనియన్ కృషి ఫలితంగా, హైదరాబాద్ డి.ఇ.ఓ. కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న కుక్స్, రికార్డ్ అసిస్టెంట్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్ సహా మొత్తం 21 మంది సిబ్బందికి జూనియర్ అసిస్టెంట్ హొదాలలో పదోన్నతులు లభించాయి. ఈ ఫైల్ ప్రాసెసింగ్‌లో సహాయదర్శకులు శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండెంట్ జి. రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్లు ఖాజా షోయిల్ అహ్మద్, ఫయ్యాజ్, జాకీర్ తదితరులు కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంలో టీ.ఎన్.జివొస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు ఎం. జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్), హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్, టీ.ఎన్.జియోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, కార్యదర్శి కూరడీ శ్రీనివాస్, ట్రెజరర్ బాలరాజు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఉమాదేవి, ఫోరం కార్యదర్శి ఫక్రుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ బి. రవి, జాయింట్ సెక్రటరీ ఎం.ఎ. ముక్తాదర్, జయంతి రెడ్డి, ప్రచార కార్యదర్శి ఎం.వై. రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫిరోజ్ అహ్మద్, ఈసీ సభ్యులు ముజ్జెద్, ప్రియదేవ్ ఠాకూర్, మోయిన్, రమేశ్, సుదర్శన్, శివ, శేఖర్, అరుణాజ్యోతి, అఖీలుద్దీన్ తదితరులు



పాల్గొన్నారు.కార్యక్రమంలో పదోన్నతులు పొందిన నర్సింగరావు, బాలునాయక్, సత్యనారాయణ, అంజాద్, అల్తాఫ్ హుస్సైన్, కల్యాణ్, ఆస్రా ఫరీన్, రాజా మున్నస్వామి, పద్మ, రాజేశ్వర్, ఆది నారాయణ, వేణు, సమీయుల్లా ఖాన్, అనిల్‌కుమార్, నవీన్, మొహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, మొహమ్మద్ హఫీజ్ ఖాన్, అనంతలక్ష్మి, రమేశ్, డీవీవీ మురళీధర్ తదితరులను షాల్లు, బొకేలు, దండలతో ఘనంగా సన్మానించారు.

# పట్నంలో కార్మిక శాఖ భవనం ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్
- భవన నిర్మాణ కార్మికులకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నంలో కార్మిక శాఖ భవనం ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ డిమాండ్ చేశారు. శ్రీ మల్లికార్జున భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు 2వ మహాసభ ఇబ్రహీంపట్నంలో పాషా నరహరి స్మారక కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు, లేబర్ కార్డు ఉన్న వారికి రూ. 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని అన్నారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్పర్ బోర్డులో ఉన్నటువంటి నిధులను వేరే సంస్థలకు మళ్ళించవద్దని చెప్పారు. ఈ నిధులను భవన నిర్మాణ కార్మికులకే వర్తింపచేయాలని, భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశత్తు చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ రూ. 10 లక్షల రూపాయలు, అంగ వైకల్యం పొందిన వారికి రూ. 5 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు పై వయస్సు దాటిన వారికి నెలకు రూ. 10 వేల పెన్షన్ ఇవ్వాలని, పెళ్ళికానుక రూ. లక్ష రూపాయలు ఇవ్వాలని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం సాయ గూడ గ్రామంలో




కార్మిక శాఖ భవనం స్థలము ఏర్పాటు చేసిందని, రూ. కోటి భవనానికి మంజూరు చేసిందని కానీ ఇప్పటి వరకు భవనానికి ఎటువంటి పనులు చేయలేదని చెప్పారు. ఆ భవనానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేయాలని అన్నారు. ఈ మహాసభ సందర్భంగా 9 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా నర్కుడి యాదయ్య, అధ్యక్షులుగా చింతపట్ల ఎల్లేశ , ప్రధాన కార్యదర్శి బొస్పల్లి రాజు, కోశాధికారి కొంగర జంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ఓ శ్రీను, సహాయ కార్యదర్శి లుగా అంకమ్మరావు, నర్కుడు సురేష, పచ్చల జంగయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వై స్వప్న, మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ, నాయకులు బి గిరి, ఈ వీరేషం, వి వెంకటేష్, ఎం శివ, జి తిరుపతయ్య, ఎం మహేష్, కె శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# గురునానక్ విశ్వవిద్యాలయంలో న్యాయ కోర్సులు

- విద్యా రంగంలో మరో మైలురాయిని అధిగమించిన విద్యాసంస్థలు
- హర్షం వ్యక్తం చేసిన యూనివర్సిటీ యాజమాన్యం




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 23 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విశ్వవిద్యాలయం, తన విద్యా ప్రస్థానంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఆమోదం పొందిన నూతన న్యాయ కోర్సులు బీ ఏ ఎల్ఎల్ బి (5 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం), ఎల్ఎల్ బి (హానర్స్ - 3 ఏళ్ల ప్రోగ్రాం) ప్రారంభించినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ కోర్సులు విద్యార్థులకు నాణ్యత విద్యా, ప్రాక్టికల్ శిక్షణ, నైతిక విలువలపై దృష్టి సారించేలా రూపొందించబడ్డాయని న్యాయ రంగంలో కెరీర్ ఆరంభించాలనుకునే యువతకు ఇది ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుందని తెలియచేసింది. యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా ఏర్పాటు ద్వారా,




నాణ్యమైన న్యాయ విద్యను అందించడంపై యూనివర్సిటీ యొక్క అంకితభావాన్ని మరింత బలపరుస్తోందని గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ హర్షం వ్యక్తం చేశారు. ఇది పరిశోధన సంస్కృతి పెంపొందించడానికి, విద్యార్థులను న్యాయవాదులు, కార్పొరేట్ న్యాయ నిపుణులు, న్యాయాధికారులు, న్యాయ రంగంలో నాయకులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా హెచ్ఎస్ సైనీ, యూనివర్సిటీ రెక్టర్ డా సి కలైరాసొన్, రిజిస్ట్రార్ డా విశాల్ వాలియా, బార్ కౌన్సిల్ అఫ్ ఇండియా కు ధన్యవాదాలు తెలిపారు. తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తమ యూనివర్సిటీ ద్వారా విద్యార్థులకు ఉత్తమమైన విద్యా, సమగ్ర విద్యార్థి అభివృద్ధిపై మరియు అభివృద్ధిశీల విద్య ద్వారా దేశ నిర్మాణంపై విశ్వవిద్యాలయం నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ ఆవిష్కరణ గురు నానక్ యూనివర్సిటీ 24 సంవత్సరాల విద్యా ప్రావీణ్యాన్ని ఆధునిక వృత్తిపరమైన కోర్సులతో మిళితం చేస్తూ, న్యాయ రంగంలో కొత్త మార్గాలను అన్వేషించాలనుకునే విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)**రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్ టు శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యాదవ రావు. మురళీకృష్ణ బుల్లెట్ శ్రీను జోగారావు పాండు శంకర్ అనంతరావు గోవింద్ తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి)**రావినారాయణ రెడ్డి నగర్ ఫేస్ టు లో డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లుఎంఏఎల్ఎల్ బీ బామ్స్ మేనేజింగ్ డైరెక్టర్ చర్చ్ పాస్టర్ జె లోకా ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మెడి స్టార్ హాస్పిటల్ వారి మెగా మెడికల్ క్యాంపు జరిగింది. వారితోపాటు చర్చి సంఘ పెద్దలు జోబు దాస్ చర్లెస్ సురేంద్ర ఇమునయల్ వినోద్ మరియు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఉపాధ్యక్షుడు లక్కోజి మురళీకృష్ణ శ్రీ విశ్వకర్మసలహాదారులుసోమేశ్వరరావు అధ్యక్షులు భాస్కర్ శ్రీ విశ్వకర్మ అధ్యక్షులు జోగారావు బుల్లెట్ శ్రీను భాస్కర్ శ్రీకాంత్ పాండు గోవింద్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడి తల్లి రేగళ్ల లక్ష్మిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్ -నవభూమి:**యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి తల్లి రేగళ్ల లక్ష్మి మోకాల్ల నొప్పితో బాదపడుతూ ఈసిఐఎల్ లోని సూర్య ఆసుపత్రిలోచికిత్స తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెల్లి లక్ష్మిని పరామార్శించారు. ఆమె అరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కున్నారు.లక్ష్మి కి మేరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పీవీ పాఠశాలలో ఉచిత ఆరోగ్య శిబిరం






**మేడ్చల్- ఆగస్టు 23:(నవభూమి ప్రతినిధి )**మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్, మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 600 మంది విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థులకు సాధారణ వైద్యం, దంతాల సమస్య, కంటి సమస్యకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల యజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామంతో పాటు యోగ వంటివి చేయాలని సూచించారు. ఫోన్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను దగ్గరగా చూడడం ద్వారా అనేకమంది విద్యార్థులలో కంటి సమస్య ఏర్పడుతుందని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి ఆరోగ్యమే రేపటి మహాభాగ్యం అనే విధంగా ఆరోగ్య నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, మాజీ మార్కెట్కమిటీచైర్మన్సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ, సంతోష్ గౌడ్, పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర హత్య కేసును చేధించిన పోలీసులు

- దారుణ హత్యకు దారితీసిన క్రికెట్ బ్యాట్ కోసం వేసిన ప్రణాళిక
- సహస్ర హత్య కేసులో.. 14 ఏళ్ల బాలుడి క్రిమినల్ మైండ్‌కు పోలీసులకు షాక్!









**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23** :.కూకట్ పల్లి బాలిక సహస్ర హత్య కేసులో విస్మయపరిచే విషయాలు వెలుగులోకి వచ్చాయి. క్రికెట్ బ్యాట్ కోసం నెల రోజులుగా ప్లాన్ వేసిన 14 ఏళ్ల బాలుడు, దొంగతనం చేస్తూ పట్టుబడతాననే భయంతో సహస్రను హత్య చేసినట్లు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఈ కేసు వివరాలను కమిషనర్ మీడియాకు తెలియజేశారు. ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లలో క్రైమ్ సీన్స్ చూసి మైండ్ సెట్ మార్చుకున్నాడని, నోట్స్ రాసుకున్న విధానం, హత్య తర్వాత ఆధారాలను మాయం చేసిన తీరు చూస్తే, బాలుడు పూర్తిగా ప్రొఫెషనల్ క్రిమినల్‌లా వ్యవహరించాడని సీపీ తెలిపారు. హత్యకు ముందు నెల రోజుల ప్లాన్.. సీపీ అవినాష్ మహంతి వివరాల ప్రకారం...సహస్ర ఇంట్లో ఉన్న ఎంఆర్ఎఫ్ బ్యాట్‌పై ఆశపడ్డ బాలుడు, దొంగతనం చేస్తే ఎలా తప్పించుకోవాలి ? ఎవరైనా చూస్తే ఏమి చేయాలి ? అనే పద్ధతిలో స్క్రిప్ట్ రాసుకున్నాడన్నారు. హత్యకు ఉపయోగించిన కత్తిని ముందుగానే సిద్ధం చేసుకున్నాడు.18న ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి పక్కింటి టెర్రస్ దూకి లోపలికి వెళ్లాడు. బ్యాట్ తీసుకుని వస్తుండగా సహస్ర చూసి అరవడంతో భయపడ్డాడు. వెంట తీసుకెళ్లిన కత్తితో సహస్రను శరీరంపై అనేక చోట్ల పొడిచి అక్కడికక్కడే హత్య చేశాడు. ఆధారాలు మాయం చేసిన తీరు ! హత్య అనంతరం రక్తంతో తడిసిన చేతులు, కత్తి కడిగేశాడు. తన ఇంటికి చేరుకుని రక్తపు మరకలతో ఉన్న బట్టలను వాషింగ్ మెషిన్‌లో వేసేశాడు. ఇంతటితో ఆగకుండా మళ్లీ సంఘటనా స్థలానికి వెళ్లి ఏమీ తెలియనట్టు అక్కడ జనాలతో కలియ తిరిగాడు. ఓటీటీలు, మిస్టరీ సినిమాల ప్రభావం.. నెలరోజులుగా స్క్రిప్ట్ రెడీ చేసి, ఓటిటి క్రైమ్ సీన్స్ చూస్తూ ఇలా ప్రణాళిక రచించాడు. బాలుడి నోట్స్, అతని ప్రవర్తన మొత్తం చూస్తే అతనిలో క్రైమ్ మైండ్ డెవలప్ అయ్యిందన్నారు. దీంతో హత్య చేయడానికి సైతం సిద్ధమయ్యాడని కమిషనర్ తెలిపారు. కాగా మొదటి మూడు రోజులు పెద్దగా క్లూస్ దొరకలేదు. అయితే పక్కింటి బాలుడు ఇచ్చిన చిన్న సమాచారం ఆధారంగా పోలీసులు దర్యాప్తును మలుపు తిప్పారు. తెలివిగా విచారణ చేయడంతో నిందితుడు నిజం ఒప్పుకున్నాడు. మొదట తల్లిదండ్రులు అనుమానించలేదని, అయితే ఫోన్ కొనుగోలు విషయం, ప్రవర్తనలో మార్పులు గమనించారని సీపీ తెలిపారు. బ్యాట్ కొనివ్వమంటే ఫ్యామిలీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, అందుకే దొంగతనానికి వెళ్ళాడని బాలుడు చెప్పాడు అని వివరించారు. ఐతే బాలుడిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచి, అనంతరం జువైనల్ హెూంకు తరలించారని కమిషనర్ తెలిపారు.

## జాతీయ రహదారిపై ధర్నా చేసిన సహస్ర తల్లిదండ్రులు

**కూకట్ పల్లి , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23** : 12 ఏళ్ల సహస్ర హత్య కేసులో విచారణలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శుక్రవారం ముంబై జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. కూకట్పల్లి పరిసర ప్రాంతాల్లో దీనివల్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తల్లిదండ్రులు మాట్లాడుతూ, హత్యలో మైనర్ బాలుడిని అరెస్టు చేసినప్పటికీ, కేసును తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. నిజమైన నిందితులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసనకారులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో ఎర్రగడ్డ వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఘటనాస్థలికి భారీగా పోలీసులు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

